సత్యం : ఆయన మాట్లాడే మాటలయితే వుందిగానీ, ఇంతా దున్న యీనిందంటే దూడను కట్టేయ్యమనేరకం! చెప్పు మామా నీవు చెప్పదలచుకున్నదేమిటో పూర్తిగా చెప్పు......

మహం : చెప్పు బ్బాయ్! నువ్వు చెప్పేదంతా నిజమే కానవచ్చు.

శంక : నిజమని తెలిసికూడా మరి నువ్వెట్లా సలహా చెబుతావ్! చెరువులో భూమి బ్రహ్మయ్య ముఠావాళ్ళ పొలంలో కలుస్తుంది.... ఆ ఆశతో వాళ్ళకూ వీళ్ళకు తగాదాలు మవ్వాలని చూశారు. అది విని సింహాచలం సీతరాజు గుడికట్టిస్తానని బయలుదేరాడు. ఆ చెరువు నాలాళ్ళు సాగుచేసుకుంటే ఏం? నీళ్ళకేం లేక చస్తున్నారా!

కామే : ఏదైనా వాళ్ళుబలగం వున్నవాళ్ళు...

శంక : దానిమీద రెండుముఠాలు ఉద్రేకాలు పెంచుకుని హఠాత్తుగా రాత్రిపూట కొట్టుకున్నారు. కూలీ లేం చేస్తారు... పొట్టకోస్కి పోట్లాడుకుంటుంటారు...

సత్యం : జీతగాళ్ళని తాగించి, వాళ్ళచేత రయిటింగు చేయిస్తే అందులో నలుగురికి చేతులూ కాళ్ళూ విరిగినై...

శంక : ఒకరి మీదొకరు చార్జీలు పెట్టుకున్నారు... మాల వాళ్ళసంగతి ఆలోచనే లేదు... కలెక్టరుగారు విచారణకు పిలుచుకురావాలని సింహాచలం పట్టుదల... ...

మహం : అవునులే, తెలిసింది.... అయితే కథ పట్టులో వుందన్న మాట, నువ్వంటే సింహాచలం ప్రాణంగా మాట్లాడు తాట్టగా...

సత్య : ఈ కేసు నడిపించడానికి మామయ్యతో అవసరమొచ్చింది.

